క్లుప్తంగా

పరిశీలకుడిని కలిసిన ఎమ్మెల్యే



అశోక్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

మడకశిర రూరల్: తిరుమలలో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తిరుపతిలో మడకశిర నియోజకవర్గ పరిశీలకుడు పోకల అశోక్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామస్థాయిలో పార్టీని మరింతగా బలోపేతం చేయాలని ఇందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తామన్నారు.

విద్యా కుసుమాలకు సన్మానం

పావగడ: తాలూకాలోని కోటగుడ్డ గ్రామం సహన ఇంగ్లిష్ మీడియం పాఠశాలకు చెందిన టెన్త్ విద్యార్థిని ప్రియదర్శిని రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంకు, దీక్ష అనే విద్యార్థిని తాలూకా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. బుధవారం వారిని స్థానిక బీఈఓ అశ్వర్థనారాయణ ఘనంగా సన్మానించారు. బీఆర్పీ పవన్ కుమార్ రెడ్డి, వ్యాయామ శిక్షణ డైరెక్టర్ చిదానంద స్వామి, సీఆర్పీ శివమూర్తి నాయక్, శివకుమార్, శ్రీనివాస్, రంగనాథ్,బీఆర్పీలు దేవరాజు, గీత, రాఘవేంద్ర గచ్చిన మఠ, నాగరాజు, సహన పాఠశాల వ్యవస్థాపకుడు శ్రీనివాస్, హెచ్ ఎం నరసింహప్ప తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువకుల రక్తదానం



ప్రమాణ పత్రాలు అందుకున్న రక్తదాతలు

పావగడ: తాలూకా లోని వైఎన్ హొసకోటలోని ప్రభుత్వ ఆస్పత్రి లో బుధవారం ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో పలువురు యువకులు రక్త దానం చేశారు. ఈ సందర్భంగా వారు 34 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. ఈ శిబిరాన్ని స్థానిక సముదాయ ఆరోగ్య కేంద్రం, వివిధ స్వచ్ఛంద యువజన సంఘాలు, జిల్లా రక్త సేకరణ విభాగం సంయుక్తంగా నిర్వహించారు. రక్త దాతలకు ప్రమాణ పత్రాలు అందించారు. కార్యక్రమంలో డా లింగరాజు, ఆరోగ్య సిబ్బంది నిరంజన్, రాజశేఖర్, శ్రీహరి, కేశవ, రాధామణి, రాజు, శివ తదితర ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందాలి



రొద్దంలో సమావేశమైన స్పెషలాఫీసర్ నరసయ్య

రొద్దం:ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలని ప్రత్యేక అధికారి నరసయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో అన్ని శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే సమస్యలు ఉత్పన్నం కావని చెప్పారు. ప్రజల సమస్యలు మన దృష్టికి వచ్చినప్పుడు ఎప్పటికప్పుడు పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనంతచారి, ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్, ఎంపీపీ చంద్రశేఖర్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు

మడకశిరరూరల్: హరేసముద్రం పంచాయితీలోని గ్రామాల్లో వేసవిలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టామని సర్పంచ్ కరియన్న తెలిపారు. కొండంపల్లిలో దెబ్బతిన్న పైపు లైన్‌ను బుధవారం మరమ్మతు చేయించి సమస్యను పరిష్కరించామన్నారు. తాగునీరు వృథా చేయొద్దని సూచించారు.

వాల్మీకి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

నల్లమాడ: జిల్లా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి, బోయ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు ఈనెల 27న ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు ఆ సంఘం నాయకుడు నాగరాజు బుధవారం తెలిపారు. పదో తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో చదివి 450కి పైగా మార్కులు, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు అయితే 475కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు అర్హులన్నారు. ఇంటర్‌లో ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులు 800 పైన, ప్రైవేట్ కళాశాల విద్యార్థులు 850 పైన మార్కులు సాధించి ఉండాలన్నారు. ఈనెల 23లోపు బయోడేటా, మార్కుల జాబితాలను 9490196605, 9985522703, 9491990056 నంబర్లకు వాట్సాప్‌లో పంపించాలన్నారు.

పారదర్శక పాలనే జగనన్న ధ్యేయం

• ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ



గోరంట్ల చౌడేశ్వరీ కాలనీలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ

గోరంట్ల: పారదర్శక పాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. బుధవారం గోరంట్ల మండలం మలసముద్రం గ్రామ పంచాయతీ పరిధిలోని బూదిలివాండ్లపల్లి, జక్కసముద్రం గ్రామల్లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని ప్రజలకు తెలియజేశారు. ఆయా గ్రామాల్లో సమస్యలు అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అనేక ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి, ప్రజలను చంద్రబాబు మోసం చేశారని గుర్తు చేశారు. 2014 ఎన్నికల సమయంలో అన్ని రకాల రుణాలు మాఫీ చేస్తామని, నట్టేట ముంచారన్నారు.

నవరత్న పథకాలతో పేదలకు మేలు

అప్పట్లో ప్రతిపక్ష హోదాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకొని నవరత్న పథకాలు తీసుకొచ్చి, ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారని, అధికారంలోకొచ్చిన తర్వాత వాటిని అమలు చేశారన్నారన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చి ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. పేదల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పరితపిస్తుంటే.. ఆయనపై బురదజల్లడానికి టీడీపీ నాయకులు, ఎల్లో మీడియా ప్రయత్నిస్తోందని ఆయన దుయ్యబట్టారు. కార్యక్రమంలో తహసీల్దార్ రంగానాయకులు, ఎంపీడీఓ రఘునాథగుప్త, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు డాక్టర్ బాషా, జిల్లా ఏడీసీసీ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, నాయకులు బయపరెడ్డి, కృష్ణారెడ్డి, ,సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ యంత్రసేవతో రైతులకు మేలు



రైతుకు ట్రాక్టర్ అప్పగిస్తున్న ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

• ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

హిందూపురం: వైఎస్సార్ యంత్రసేవ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. వైఎస్సార్ యంత్రసేవ పథకం ద్వారా తూమకుంట రైతు రామాంజినేయులుకు మంజూరైన ట్రాక్టర్‌ను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న పరిస్థితుల్లో వ్యవసాయంలో ఆధునికత జోడిస్తే మరింత అభివృద్ధి సాధించగలరన్నారు. ఆర్‌బీకేల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఆధునిక వ్యవసాయ పద్ధతులకు అవసరమైన యంత్ర పరికరాలను సబ్సిడీపై రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. అర్హత కల్గిన పేద రైతులందరికీ ఈ పథకం ద్వారా యంత్ర పరికరాలు తక్కువ ధరలకు అందుబాటులోకి వస్తాయన్నారు. వ్యవసాయ పనులు చేసుకోవడంతో పాటు యంత్ర సేవ ద్వారా ఆర్థిక చేయూత లభిస్తుందన్నారు. వ్యవసాయానికి ట్రాక్టర్లునే కాకుండా ఇంకా డ్రోన్లు, ఇతర అనేక పరికరాలు అందించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడీ అల్తాఫ్ అలీఖాన్, మండల వ్యవసాధికారులు, లేపాక్షి మండల కన్వీనర్ నారాయణ స్వామి, చిలమత్తూరు మాజీ మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ నాయకులు వెంకటేశ్ రెడ్డి, లతీఫ్, ఖలీల్, చాంద్‌బాషా, విజయభాస్కర్, హయత్ బాషా, దేవరాజు, దాదు తదితరులు పాల్గొన్నారు.

చెప్పిందే చేస్తాం.. చేసేదే చెబుతాం

హిందూపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాటకు కట్టుబడి చెప్పిందే చేస్తారు.. చేసేదే చెబుతారని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. వైఎస్సార్‌సీపీ విడుదల చేసిన 2023-24 సంక్షేమ క్యాలెండర్‌ను స్థానిక ప్రశాంత్‌నగర్‌లోని క్యాంప్ ఆఫీసులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఏడాది ఆర్థిక సంవత్సర కాలంలో రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం అమలు చేసే పథకాల జాబితాతో పాటు నాలుగేళ్ల పాటు అమలు చేసిన పథకాలు ఆదర్శంగా నిలిచాయన్నారు. వచ్చే ఏడాదిలో జగనన్న ప్రభుత్వం అమలు చేయబోయే సంక్షేమ పథకాలను క్యాలెండర్ రూపంలో ప్రజలకు అందించారన్నారు. ఇప్పటి వరకూ దేశంలో ఏ ప్రభుత్వం ఏ నెలలో ఏ సంక్షేమం అందించబోతోందో ముందుగానే ప్రజలకు అందించిన దాఖలాలు లేవన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఇలా ఎన్ని పార్టీలు కలిసినా వైఎస్సార్‌సీపీకి నష్టం లేదన్నారు.

2024లో జరిగే ఎన్నికల్లో కూడా జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు మంచి మనస్సుతో ఆశీర్వదిస్తారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు లోకేష్, నాయకులు లతీఫ్, వెంకటేశ్వర రెడ్డి, మూర్తి, శివప్ప, భాస్కర్, ఆనంద్‌రెడ్డి, ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ పనులు వేగవంతం చేయాలి



సమావేశంలో పాల్గొన్న అధికారులు

లేపాక్షి: మండలంలో హౌసింగ్ పనులు మందకొడిగా సాగుతున్నాయని, పనులు వేగవంతం చేసి పేదలకు ఇళ్లు అప్పగించాలని ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్, మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్, పశువైద్య, గ్రామీణా నీటి సరఫరా విభాగం, వెలుగు, ఉపాధి, వ్యవసాయం, విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 1,359 ఇళ్లు మంజూరైతే.. కేవలం 398 ఇళ్లు పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. అయితే వివిధ స్టేజీల్లో ఇంటి పనులు ఇంకా కొనసాగుతుండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా మండలానికి 1,999 క్వింటాళ్ల వేరుశనగ అవసరమని గుర్తించారన్నారు. 75 శాతానికి పైగా నాణ్యత లేకపోతే జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయానికి సమాచారం అందజేయాలని ఏఓకు సూచించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉంటోందా? ప్రస్తుతం పాఠశాలకు ఏమేమి వచ్చాయని ఆరా తీశారు. ఎంఈఓ నాగరాజు మాట్లాడుతూ.. నోట్ పుస్తకాలు, బ్యాగులు, షూ, వచ్చాయన్నారు. నాడు-నేడు పనుల కింద పాఠశాలల్లో మరుగుదొడ్లు, నీటి సౌకర్యం, విద్యుత్, కిచెన్ లాంటి పనులు పూర్తి అయ్యాయని సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహ నాయుడు, ఏఈలు వాసంతి, రాధిక, ఏపీఎం జయచంద్ర, ఏపీఓ జ్యోతి, పశువైద్యాధికారి కిషోర్, ఏఓ శ్రీలత, ఈఓఆర్డీ శివన్న తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు, విత్తనాల దుకాణాల్లో తనిఖీలు



రికార్డులను తనిఖీ చేస్తున్న ఏడీఏ అల్తాఫ్ అలీఖాన్

హిందూపురం టౌన్: పట్టణంలోని పలు ఎరువులు, విత్తనాల దుకాణాల్లో బుధవారం ఏడీఏ అల్తాఫ్ అలీఖాన్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. రాజా ట్రేడర్స్‌తో పాటు కిసాన్ సీడ్స్, పెస్టిసైడ్స్ విత్తన దుకాణాల్లో రికార్డులను పరిశీలించారు. రాజా ట్రేడర్స్‌కు చెందిన గోడౌన్‌లో సుమారు రూ.8 లక్షల విలువ చేసే మొక్కజొన్న విత్తనాలను గుర్తించి, వాటి అమ్మకాలను నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ అల్తాఫ్ అలీఖాన్ మాట్లాడుతూ విత్తన చట్టం ఉల్లంఘనకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రేడర్లు, దుకాణ యజమానులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు.

ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం



కరపత్రాలు అందిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

రొద్దం: కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ అన్నారు. బుధవారం శ్యాపురం, కంబాలపల్లి, కోగిర, బీదానిపల్లి గ్రామాల్లో ఉపాధి పనులపై కూలీలతో మాట్లాడారు. ఈసందర్భంగా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈనెల 22న తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడికి కూలీలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, శ్రీరాములు, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి



మాట్లాడుతున్న ఆగ్రో చైర్మన్ నవీన్‌నిశ్చల్

హిందూపురం: వైఎస్సార్‌సీపీ బలోపేతానికి మండలంలోని నాయకులు, ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఏపీ ఆగ్రో చైర్మన్ నవీన్‌నిశ్చల్ పిలుపునిచ్చారు. బుధవారం హౌసింగ్ బోర్డులో ఉన్న ఆగ్రో చైర్మన్ ఆఫీసులో హిందూపురం మండల నాయకులతో సమావేశం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ విజయం కోసం కష్టపడాలని 2024లో జరగనున్న ఎన్నికల్లో హిందూపురంపై వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయాలన్నారు. టీడీపీ చెప్పుకుంటున్న కంచుకోటను బద్దలు కొట్టి జగనన్నకు గిఫ్ట్‌గా ఇద్దామన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఇంతవరకూ అమలు చేయలేనంతగా సంక్షేమ పథకాలు, రైతులకు భరోసా, మహిళలకు ఆర్థిక చేయూత, యువతకు ఉద్యోగ అవకాశాలు, అవ్వతాతలకు పింఛన్లు ప్రతి కులానికి లబ్ధి చేకూర్చారన్నారు. ప్రతి కుటుంబం సంక్షేమ అందుకునేలా పాలన చేసిన ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని చెప్పారు. ఇందుకు ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వ పథకాలు చేస్తున్న మంచిని వివరించాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి



అధికారులతో సమీక్షిస్తున్న స్పెషలాఫీసర్ కృష్ణానాయక్

మడకశిర: మండలంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణానాయక్ అధికారులకు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మండల స్థాయి అధికారులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన శాఖల వారీగా ప్రగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమల్లో ఏమాత్రం నిర్లక్ష్యం చేయడం లేదని, అధికారులు కూడా అంతే శ్రద్ధతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. నాడు-నేడు పనులను సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ క్లినిక్ తదితర భవనాలను పూర్తి చేయాలని కోరారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మడకశిర మున్సిపాలిటీతో పాటు గ్రామాల్లో పరిశుభ్రత కాపాడాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్‌రావు, ఎంపీడీఓ సోనిబాయి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ బాలాంజనేయులు, ఎంఈఓ భాస్కర్, హౌసింగ్ డీఈ రంగనాయకులు, ఏఓ నరసింహమూర్తి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మోడల్ కళాశాలలో అడ్మిషన్లపై ప్రచారం



ప్రచారం చేస్తున్న మోడల్ కళాశాల సిబ్బంది

మడకశిర(అగళి): అగళిలోని మోడల్ కళాశాల, పాఠశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు బుధవారం అడ్మిషన్లపై ఇరిగేపల్లి, హెచ్‌డీహళ్లిలో ప్రచారం నిర్వహించారు. మోడల్ కళాశాలలో టెన్త్ పాసైన విద్యార్థులు ఇంటర్‌లో చేరాలని కోరారు. అదే విధంగా 6వ తరగతిలో విద్యార్థులు చేరాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ చక్రధారి, అధ్యాపకులు వలిషా, కృష్ణమూర్తి, ఉపాధ్యాయుడు చంద్రబాబునాయుడు పాల్గొన్నారు.

'క్లాప్' సమర్థవంతంగా సాగాలి



మాట్లాడుతున్న కమిషనర్ ప్రమోద్ కుమార్

హిందూపురం: మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగేలా శానిటరీ ఇన్‌స్పెక్టర్, కార్యదర్శులు బాధ్యతగా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ అన్నారు. బుధవారం మున్సిపల్ ఆఫీసులో సచివాలయ అడ్మిన్, అనిమేటరీ, శానిటరీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ.. నాడు-నేడు పనులు స్వతరం పూర్తయ్యేలా పని చేయాలన్నారు. ముఖ్యంగా హౌసింగ్ కార్యదర్శులు మీ పరిధిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఈ నీరజ, ఏసీపీ రంగరావు, మేనేజర్ సుధాకర్ పాల్గొన్నారు.

కూలీల హాజరు పెంచండి

అమరాపురం: మండలంలో ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలని జిల్లా అగ్రిట్రేడ్ మార్కెటింగ్ అధికారి, మండల ప్రత్యేకాధికి నరసింహమూర్తి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ పనులు ఎన్ని కల్పించారు, ఎంతమంది కూలీలు హాజరవుతున్నారు, సకాలంలో బిల్లులు అందుతున్నాయా, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల వ్యవసాయ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ మంజునాథతో పలువిషయాలపై చర్చించారు.

గుడిబండ: మండలంలో ఉపాధి కూలీల హాజరు పెంచాలని ఎంపీడీఓ రామారావు ఉపాధి సిబ్బందికి సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలన్నారు. ఏపీఓ భార్గవి, ఈసీ లక్ష్మానాయక్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల బైండోవర్

రొద్దం: శ్యాపురం సమీపంలో పేకాట ఆడుతూ పట్టుబడిన 16 మంది జూదర్లను తహసీల్దార్ అనంతచారి ఎదుట బుధవారం బైండోవర్ చేసినట్లు ఎస్‌ఐ నాగస్వామి తెలిపారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం



మాట్లాడుతున్న వైద్యాధికారిణి లావణ్య

పరిగి: ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉండాలని, తద్వారా ఆరోగ్యంగా ఉంటారని ఆయుర్వేద వైద్యాధికారిణి లావణ్య తెలిపారు. బుధవారం కొడిగెనహళ్లిలో గ్రంథాలయ వేసవి శిక్షణ శిబిరాన్ని ఆమె సందర్శించారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలన్నారు. పుస్తక పఠనం అలవరచుకున్నప్పుడే విజ్ఞానం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

విత్తనకాయలకు పేర్లు నమోదు చేసుకోవాలి



వేరుశనగను పరిశీలిస్తున్న ఏఓ మంజునాథ

పెనుకొండ: రైతులు విత్తన కాయలకు ఆర్‌బీకేల్లో పేర్లు నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఏడీ స్వయంప్రభ, ఏఓ సురేంద్రనాయక్ తెలిపారు. బుధవారం పట్టణంలో వారు సబ్సిడీ విత్తన వేరుశనగకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను అధికారులు ప్రారంభించారు.

గుడిబండ: సబ్సిడీ వేరుశనగ విత్తనం కోసం ఆర్బీకేల్లో పేర్ల నమోదు ప్రక్రియ ప్రారంభమైనట్లు ఏఓ తిమ్మప్ప బుధవారం తెలిపారు. విత్తన వేరుశనగ కావాల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, మొబైల్‌ఫోన్ తీసుకెళ్లి రైతుభరోసా కేంద్రాల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

పరిగి: ప్రభుత్వం సబ్సిడీతో పంపిణీ చేసే విత్తన వేరుశనగ కోసం రిజిస్ట్రేషన్ గురువారం నుంచి ప్రారంభిస్తున్నట్లు ఏఓ విజయభారతి తెలిపారు. బస్తా (30 కిలోలు) ధర రూ.2,790 ఉండగా, సబ్సిడీ ధర రూ. 1116 వర్తిస్తుందని, మిగిలిన రూ.1,674ను రైతు చెల్లించాలన్నారు.

మండలానికి చేరిన వేరుశనగ

అమరాపురం: సబ్సిడీ విత్తన వేరుశనగ బుధవారం మండలానికి చేరింది. ఏఓ మంజునాథ విత్తన కాయలు పరిశీలించారు.

కేంద్ర మంత్రిని కలిసిన దళిత నాయకులు



కేంద్ర మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

మడకశిర: మడకశిరకు చెందిన దళిత నాయకులు బుధవారం బెంగళూరులో కేంద్ర సామాజిక న్యాయశాఖ సహాయ మంత్రి నారాయణస్వామిని కలిశారు. దళిత సంఘం నాయకులు హనుమంతు, శివప్ప, బీసీ సంఘం నాయకుడు సుబ్రహ్మణ్యం, యూత్ కమిటీ నాయకులు నటరాజ్, సత్య తదితరులు కేంద్ర మంత్రిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఇద్దరికి గాయాలు

ముదిగుబ్బ: మండల కేంద్రం సమీపంలోని కాశిరెడ్డి నాయన ఆశ్రమం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు గాయపడ్డారు. వివరాలు.. బుక్కపట్నం మండలం నార్శింపల్లికి చెందిన సతీష్‌నాయక్, సవిత ద్విచక్ర వాహనంలో అనంతపురం బయలుదేరారు. కాశిరెడ్డి నాయన ఆశ్రమం వద్ద రోడ్డుకు అడ్డంగా చి న్నారి రావడంతో ఒక్కసారిగా వాహనం అదుపు తప్పింది. భార్యాభర్తలు కింద పడంతో గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం 108లో ముదిగుబ్బకు తరలించారు.

జీవన విధానంలో మార్పు రావాలి

రొళ్ల: మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల జీవన విధానాల్లో మార్పు రావాలని ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున, హెచ్‌ఆర్‌డీపీ(అనంతపురం) ట్రైనర్ ధనలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం స్థానిక లక్ష్మీనరసింహస్వామి కమ్యూనిటీ భవనం ఆవరణలో మహిళలకు జీవన విధాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత సంప్రదాయాలకు స్వస్తి పలకాలన్నారు. ప్రతి కుంటుంబలో విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీఓ నాగమణి, మహిళలు, ఆర్డీటీ సంఘ సభ్యులు, సీడీసీ మెంబర్లు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

సోమందేపల్లి: రంగేపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతుండగా నలుగురు జూదరులను పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. ఎస్‌ఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది పేకాట కేంద్రంపై దాడి చేశారు. వారి నుంచి రూ.8,500 నగదు, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

వంట సామగ్రి వితరణ

లేపాక్షి: వీరభద్రస్వామి దేవాలయానికి సమీపంలో దాతల సహకారంతో నిర్మించిన అన్నదాన సత్రానికి లేపాక్షి గ్రామానికి చెందిన దొంతి శ్రీరామయ్య, శాంతమ్మల జ్ఞాపకార్థం వీరి కుమారుడు ప్రసన్నకుమార్, శోభారాణి కుటుంబ సభ్యులు రూ.50 వేలు విలువ చేసే వంట సామగ్రిని అందజేశారు. అలాగే బెంగళూరుకు చెందిన బీఎంఆర్ కన్‌స్ట్రక్షన్స్ యజమాని మల్లేశ్వరరావు, లేపాక్షి ఆలయ ప్రధాన అర్చకుడు రమాకాంతశర్మ కుమార్తె జయశ్రీ రూ.10 వేలు అందజేశారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

ముదిగుబ్బ: మండల కేంద్రం సమీపంలోని కాకతీయ డాబా వద్ద బుధవారం బండల లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి రోడ్డుకు అడ్డంగా పడింది. ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. ట్రాక్టర్‌కు ఉన్న ఉక్కు విరిగిపోవడంతో ప్రమాదం జరిగింది. ఎవరూ గాయపడక పోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించండి



ఉపాధి సిబ్బందితో సమీక్షిస్తున్న సీఎల్‌ఆర్సీ కోర్స్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ

రొళ్ల: గ్రామాల్లో ఐదెకరాల లోపు భూమి కలిగిన రైతులను ఉపాధి పథకం కింద పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సహించాలని మడకశిర సీఎల్‌ఆర్సీ కోర్స్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు డ్రైలాండ్ హార్టికల్చర్ కింద మెట్ట ప్రాంతాల్లో వివిధ రకాల పండ్ల మొక్కలు, సీటీ వసతి కలిగిన రైతులు నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు పెంపకానికి అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఆసక్తి గల రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న తరుణంలో ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే కూలీలు ఉపాధి పనులకు హాజరయ్యేలా చూడాలన్నారు. అనంతరం మస్టర్ రోల్ తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏపీఓ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
హిందూపురం డివిజన్
9912220723, 9705346587
9010200238, 9912220726